క్లుప్తంగా

సన్మానం



ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో డీపీఓ, మండల స్పెషలాఫీసర్ దేవరాజును కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, బ ముజఫర్ ఉన్నారు.

నాయకుల ముందస్తు అరెస్ట్



ఏటూరునాగారం: బీఆర్ఎస్ నాయకులను ఎస్సై తాజొద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయడంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ప్రకటన చేశారు. దీంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా నాయకులను అరెస్టు చేశారు.

బియ్యం అందజేత

ములుగు రూరల్: మండలంలోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన అక్కపెల్లి రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాంద్‌పాషా బుధవారం పరామర్శించి 50 కేజీ బియ్యం అందజేశారు. ఆయన వెంట పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజుయాదవ్, ప్రదీప్, అజ్జు, పూర్ణ, సంజీవ ఉన్నారు.

పరామర్శ



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని మంగళవారం రాత్రి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇర్సవడ్ల వెంకన్న, రఘు, దేవేందర్, ఆయూబ్, సులేమాన్, ఎల్లయ్య పాల్గొన్నారు.

పలువురికి గాయాలు

ములుగు రూరల్: రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన సంఘటన మండలంలోని జంగాపల్లి శివారులో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. దేవగిరిపట్నం గ్రామానికి చెందిన సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి సంక్రాంతి పండుగకు వచ్చాడు. తిరిగి మణుగూర్ కారులో వెళ్తున్న క్రమంలో జంగాపల్లి వద్ద రోడ్డు పక్కన నిలిపాడు. ఈ క్రమంలో వెనుక నుంచి వచ్చిన మరో కారు ఢీకొట్టడంతో కారు వెనుక భాగంగా నుజ్జునుజ్జు కావడంతో పాటు కారు టైర్ పగిలిపోయింది. ఢీ కొట్టిన కారుకు నంబర్‌ప్లేట్ లేకుండా ప్రభుత్వ వాహనం అని రాసి ఉందని స్థానికులు తెలిపారు. కారులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం కాలేదు. కాగా, ప్రమాద సంఘటనను పోలీసులు పరిశీలిస్తున్న క్రమంలో ములుగు నుంచి పస్రా వెపు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు రంజిత్ ప్రమాద స్థలంలో ఉన్న వారిని గమనించకుండా ఢీ కొట్టడంతో పోలీస్ కానిస్టేబుల్ రజినీకాంత్‌తో పాటు మరో వ్యక్తి ల్యాదెళ్ల అశోక్‌కు గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనదారుడు రంజిత్ తలకు తీవ్ర గాయాలు కావడంతో 108లో ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండండతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. పోలీసులు సంఘటన స్థలం నుంచి టోయింగ్ వాహనాల ద్వారా కారులను స్టేషన్‌కు తరలించారు.

వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి

గోవిందరావుపేట: గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలోని చల్వాయి గ్రామంలో చోటు చేసుకుంది. మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన జంగం ఐలమ్మ (65) బుధవారం రాత్రి 9 గంటలకు జాతీయ రహదారిపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ఘటనలో ఐలమ్మ అక్కడికక్కడే మృతి చెందింది.

భోజన భారం

- అందని మధ్యాహ్న భోజన బిల్లులు
- పెరిగిన నిత్యావసర ధరలు
- ఇబ్బందులు పడుతున్న భోజన కార్మికులు



వంట చేస్తున్న భోజన కార్మికులు

వెంకటాపురం(కె): ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ భారంగా మారింది. నెలల తరబడి మధ్యాహ్న భోజన పథకం బిల్లులు రాక పోవటంతో నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ప్రాథమిక పాఠశాలలు 53 కాగా దాదాపు అందులో విద్యార్థులు దాదాపు 3522, జిల్లా పరిషత్ పాఠశాలలో దాదాపు 800 ఉంటారు. ఆరు నెలల బిల్లులు రావాలని నిర్వాహకులు వాపోతున్నారు. దీనికి తోడు నిత్యావసర సరుకులు, కోడి గుడ్ల ధరలు పెరగడంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం తీవ్ర భారంగా మారింది. బిల్లులు సక్రమంగా రాక పోవటంతో మెడలో ఉన్న బంగారం సైతం తాకట్టు పెట్టి వండి పెట్టాల్సి వస్తుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మోను ప్రకారం పెట్టడం ఇబ్బందికరంగా మారిందని వాపోతున్నారు. 1వ తరగతి నుంచి 5 వ తరగతి వరకు విద్యార్థికి పాత ధర 5.45 పైసలు, కొత్త ధర 6.49 పైసలు, 6 నుంచి 8 వ తరగతి వరకు 8.17 పైసలు పెరిగిన ధర 9.20 పైసలు 9 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు 8.17 పైసలు ప్రభుత్వం కేటాయించింది. దినితో పాటు కోడి గుడ్డుకు రూ.5 చెల్లిస్తుంది. ఈ డబ్బులతో విద్యార్థులకు వంట చేసి పెట్టెందుకు అప్పులు చేయక తప్పటం లేదని కార్మికులు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు పెండింగ్ బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణను వివరణ కోరగా మధ్యాహ్న భోజన కార్మికులకు పూర్తిస్థాయిలో నిధులు రాలేదన్నారు. కొంత మేరకు బిల్లులు, గౌరవ వేతనాల బిల్లు చేసి పంపించినట్లు తెలిపారు.

అప్పులు చేస్తున్నాం..



మధ్యాహ్న భోజన బిల్లులు సక్రమంగా రాకపోవటంతో విద్యార్థులకు అప్పులు చేసి వండి పెట్టాల్సి వస్తుంది. పెరిగిన నిత్యవసర ధరలతో భోజనం చేసి పెట్టడం కష్టంగా మారింది.

– జ్యోతి, మధ్యాహ్న భోజన కార్మికురాలు

బిల్లులు చెల్లించాలి



మధ్యాహ్న భోజనం వంటకు ప్రతీ నెల బిల్లులు చెల్లించాలి. ఆరునెలలుగా బిల్లులు రాక బంగారం తాకట్టు పెట్టి వంట చేసి పెట్టాల్సి వస్తుంది. అధికారులు బిల్లులు అందేలా చర్యలు చేపట్టాలి.

–నాగేశ్వరి, మధ్యాహ్న భోజన కార్మికురాలు

క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి



ఏటూరునాగారం: కప్‌ను అందజేస్తున్న మల్లారెడ్డి

ఏటూరునాగారం: క్రీడల్లో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తుమ్మ మల్లారెడ్డి అన్నారు. మండలంలోని శివాపురం గ్రామంలో ఏటూరునాగారం, వాజేడు మండలాల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. విజేతలకు తుమ్మ మల్లారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, దానసరి వేణుగోపాల్ ఈ టోర్నమెంట్‌కు సహకరించారని నిర్వహకులు తెలిపారు. మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాజాపాషా, మాజీ సర్పంచ్ వంకా దేవేందర్, సమ్మిరెడ్డి, మహేష్, నాగేశ్వరరావు, జనార్దన్, గంగసాని ప్రకాశ్, బాబురావు, సదిరెడ్డి, బుచ్చిమల్లు, అశోక్, తుమ్మల వాసు, సామ రవి, దాసరి రాజు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కన్నాయిగూడెం: మండలంలోని బుట్టాయిగూడెం వద్ద కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే కాంగ్రెస్ రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి సూర్య మొదటి నాలుగు టీమ్‌లకు రూ.ఐదువేల చొప్పున 20వేలు అందించారు. అలాగే సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రంలోని యువతకు క్రికెట్ కిట్లును కాంగ్రెస్ నాయకులు అందించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్సర్‌పాషా, మండల ఇన్‌చార్జ్ జాడి రాంబాబు. ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి దుర్గం భైరేశ్, జిల్లా సోషల్ మీడియ కో కన్వీనర్ సునార్కని సాంబశివ, మండల యూత్ అధ్యక్షుడు బోట నాగేశ్, జనగం వశంతరావు, జలేందర్, నరేందర్ ఉన్నారు.

పర్యటనను జయప్రదం చేయండి

- ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ స్వామి

వాజేడు: జిల్లా కేంద్రంలో ఈ నెల 18 వేల గొంతులు, లక్ష డబ్బులు సన్నాహక సమావేశానికి వస్తున్న మంద కృష్ణ మాదిగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ వావిలాల స్వామి కోరారు. మండల పరిధిలోని చింతూరు గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ నడిబొడ్డున వెయ్యి గొంతుకలు, లక్ష డబ్బులతో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు చెన్నంస్వామి, చిట్యాల రాకేశ్, లేగల రవి, చిట్యాల బక్కయ్య, ఆవునూరి సమ్మయ్య, తిప్పన పల్లి తరుస్, ములకల సావిత్రి, మేడి చర్ల సుగుణ, ములకల రజని ఉన్నారు.

వైభవంగా సంక్రాంతి సంబురాలు



ములుగు: ముగ్గు వేస్తున్న మహిళ, చిన్నారులు



మంగపేట: బసవన్నకు ఆహారం తినిపిస్తున్న దంపతులు



ఏటూరునాగారంలో..



ఏటూరునాగారం: పాయం వండుతున్న గృహిణి

మంగపేట: మండలంలో సంక్రాంతి సంబురాలను మంగళవారం, బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. కొత్త అల్లుల్లు, ఆడపడుచులు, బంధువులు, పట్టణాల్లో నివసించే ఉద్యోగులు, వ్యాపార వేత్తలు, విద్యార్థులు స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామాల్లో సంక్రాంతి శోభ కనిపించింది. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో హరిదాసులు ఆలపించిన హరినామ, కీర్తనలు గంగిరెద్దుల సన్నాయి వాయిద్యాలు సందడి చేశాయి. ఇంటి ముందుకు వచ్చిన హరిదాసులకు బియ్యం, నగదు, పండి వంటలను సమర్పించారు.

వాజేడు: కనుమ పండుగ సందర్భంగా మండల కేంద్రంలో గంగి రెద్దుల సందడినెల కొంది. గంగి రెద్దులను ఆడించే వారు వాటితో ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా మహిళలు గంగి రెద్దుకు మొక్కడంతో పాటు వారికి కానులకు సమర్పించారు.

వెంకటాపురం(ఎం): మండల పరిధి గ్రామాల్లో సంక్రాంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. కుటుంబంతో ఆనందంగా గడిపారు. కనుమ సందర్భంగా పాడి పశువులకు పూజలు నిర్వహించారు.

ఏటూరునాగారం: సంక్రాంతి వేడుకలు మండలంలో అంబరాన్ని అంటాయి. ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేసి ఆవుపేడతో తయారు చేసిన గొబ్బెమ్మలను అలంకరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏటూరునాగారం మండలంలోని పలు గ్రామాల్లో చెంచులు సందడి చేశారు. నెమలి ఈకలు కలిగిన వస్త్రాలు వేషధారణలో మల్యాల, కొండాయి, దొడ్ల, కొత్తూరు గ్రామాల్లో తిరుగుతూ పాటలు పాడుతూ ఆకట్టుకున్నారు.



వెంకటాపురం(ఎం): ముగ్గు వేస్తున్న చిన్నారులు



వెంకటాపురం(ఎం): ముగ్గు వేస్తున్న మహిళ

ఘనంగా ముగ్గుల పోటీలు



వెంకటాపురం(ఎం): బహుమతులు అందిస్తున్న సూర్య, అశోక్



కన్నాయిగూడెం: బహుమతి అందిస్తున్న సభ్యులు



మంగపేటలో..



వెంకటాపురం(కె): ముగ్గులు వేస్తున్న మహిళలు

వెంకటాపురం(కె): సక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలో పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, చొక్కాలలో గ్రామస్తులు ముగ్గుల పోటీలను నిర్వహించారు.

మంగపేట: మండలంలోని మల్లూరు, నర్సింహాసాగర్ తదితర గ్రామాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు, పోటీలలో పాల్గొన్న వారికి ప్రోత్సాహకలు బహుకరించారు. మల్లూరులో నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు నిర్వాహకురాలు కాకర్ల స్వాతి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీల నిర్వాహకులు కాటబోయిన నర్సింహారావు, గాదె శ్రావన్‌కుమార్, ప్రవీణ్, నరేందర్, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని గూర్రేవుల గ్రామ పంచాయతీ రామాలయం ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా రామాలయం కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సీనియర్ జూనియర్‌గా విడదీసి పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందించారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో..

వెంకటాపురం(ఎం): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, కాంగ్రెస్ నాయకులు మిల్కూరి అయిలయ్య, బైరెడ్డి భగవాన్‌రెడ్డి, జంగిలి రవి, కూరెళ్ల రామాచారి, అల్లాడి రాజేశ్వర్‌రావు, చీకుర్తి రమేష్, భూస సాంబయ్య, జాకీర్, ఇస్సార్‌ఖాన్, సుమన్‌రెడ్డి, వెంకటేష్, స్వామి, రాజు, రాజేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లన్న కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని అంబేడ్కర్ నగర్ కాలనీలోని కొమురవెల్లి మల్లికార్జున ఆలయంలో స్వామివారి కల్యాణమహోత్సవం మంగళవారంఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ అంతటి విజయ నాగరాజు యాదవ్ దంపతులు నూతన వస్త్రలను, బోనం గొల్ల కేతమ్మ తరుపున అందజేశారు. కొండమల్ల ఉమా వెంకన్న దంపతులు మల్లన్న తరుపున నూతన వస్త్రాలు అందజేశారు. మండల యాదవ సంఘం అధ్యక్షులు అల్లంల చంటి, ప్రధాన కార్యదర్శి వంగపండ్ల రవి, అంతటి సమ్మయ్య, అల్లంల మహేష్, అంతటి వేణు, అంతటి దేవేందర్, అంతటి నరేందర్, వసంత ఉమేష్, అంతటి రాజేష్ పాల్గొన్నారు.

ఘనంగా కల్యాణం

మండల కేంద్రంలోని శ్రీ అభినవ వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి కల్యాణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వీరభద్రుడి భద్రకాళి ఉత్సవాలను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.

పుట్టమల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలు

ములుగు రూరల్: మండలంలోని జగ్గన్నపేటలో పుట్టమల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలను యాదవ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బుధవారం గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి సూర్య మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ మేరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, సుమన్‌రెడ్డి, రేవంత్‌యాదవ్, నల్లెల్ల భరత్‌కుమార్, శ్యామ్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నంపల్లిని పంచాయతీగా ఏర్పాటు చేయాలి

- పోరిక గోవింద్‌నాయక్



మాట్లాడుతున్న గోవింద్‌నాయక్

ములుగు: ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న పంచాయతీలలో భాగంగా అన్నంపల్లి గ్రామాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం అన్నంపల్లి గ్రామ ప్రజలు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నంపల్లి గ్రామం ఇప్పటివరకు జగ్గన్నపేట పంచాయతీలో ఉందని గ్రామంలో దాదాపుగా 530 జనాభా, 360 మంది ఓటర్లు ఉన్నారన్నారు. గ్రామానికి ములుగు పట్టణానికి 04 కిలోమీటరల్లు, జగ్గన్నపేటకు 04 కిలోమీటర్ల దూరంలో ఉందని ప్రజలు గ్రామపంచాయతీకి వెళ్లాలంటే దూర భారంగా ఉందని, రేషన్ సరుకుల కోసం వెళ్లాలన్నా ఇబ్బందిగా ఉందన్నారు. గ్రామపంచాయతీలో ఏదైనా సమావేశం నిర్వహిస్తే సమాచారం అందడంలేదని, అందినా సకాలంలో చెరుకోలేక పోతున్నామని దీనివల్ల ప్రభుత్వం నుంచి వచ్చే ఎలాంటి పథకాలు అందని పరిస్థితి నెలకొందన్నారు. కొద్ది రోజుల క్రితం ప్రభుత్వం నూతనంగా పంచాయతీలను ఏర్పాటు చేస్తున్నారని అందులో మొదటగా అన్నంపల్లిని గ్రామపంచాయతీగా చేస్తున్నామని మళ్లీ కొత్తగా తెరపైకి వచ్చిన గుంటూరుపల్లి గ్రామాన్ని కొత్త పంచాయతీగా ఏర్పాటు చేస్తున్నామని అనడంతో అన్నంపల్లి ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న, పొద్య చంటి, రాజు, రవీందర్, గోపి సింగ్, రవి, పోరిక రమేశ్ నాయక్, గాంగునాయక్, ఉత్తర్‌కుమార్, రాజు, సతీష్, విష్ణు, సుభాశ్, భూక్య మంగులాల్, పోరిక మోహన్, తేజవత్ రూప్‌సింగ్, చంటి పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ములుగు: జిల్లా కేంద్రంలోని బండారుపల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలపై ఎస్సైలు వెంకటేశ్వర్‌రావు, లక్ష్మారెడ్డి అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపొద్దని అన్నారు. నంబరు ప్లేట్ అవశ్యకతను వివరించి నంబరు ప్లేట్ లేని 08 బైక్‌లను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించి వాహన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలు నివారించడంలో సహకరించాలని సూచించారు. బండారుపల్లి క్రాస్‌రోడ్డు దగ్గర రాంగ్ సైడ్ నుంచి వచ్చే వాహనదారులను అలా రావదన్ని సూచిస్తు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

- ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య



నినాదాలు చేస్తున్న నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి: బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య అన్నారు. పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీలను దుర్గం రమణయ్య, మేడారం జాతర మాజీ చైర్మన్లు లింగయ్య, రేగ నరసయ్య ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. కాటాపూర్ పరిధిలోని ఎంపీటీసీల సమన్వయ కమిటీలో రంజిత్, దానుక నర్సింగారావు, తడక సాయి, వహీద్ ,ఇందారపు లాలయ్య, మైపతి లక్ష్మీ నర్సయ్య, సాయిరి లక్ష్మీ నర్సయ్య, అప్పాజీ రతన్, తాటి శ్రీను బీరెల్లి ఎంపీటీసీ సమన్వయ కమిటీగా బాసాని రామకృష్ణ, నూశెట్టి రాము ,బక్క శ్రీను, మెస్సు శ్రీను, పెనక విశ్వనాథం ,బాడిష శంకర్ ,ఇర్ప విష్ణు, ఇర్ప ప్రసాద్ ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ రామ సహాయం శ్రీనివాసరెడ్డి, దిడ్డి మోహన్‌రావు, ముంద్రాతి రాజమౌళి, మండల సమన్వయ కమిటీ సభ్యులు బోయిన కొమరయ్య, జీడి బాబు పాల్గొన్నారు.

అర్హుల ఎంపికలో పారదర్శకత ఉండాలి

- మండల ప్రత్యేకాధికారి వెంకటనారాయణ



మంగపేట: మాట్లాడుతున్న అధికారులు

కన్నాయిగూడెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకత పాటించాలని మండల ప్రత్యేకాధికారి, ఈజీఎస్ ఏపీడీ వెంకటనారాయణ అన్నారు. ఈజీఎస్ ఏపీడీ, మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీఓ అనిత అధ్యక్షతన ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల లబ్ధిదారుల ఎంపికపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వేణుగోపాల్, ఎంపీఓ సాజిదా, ఏపీఓ సురేశ్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్రంగా సర్వే నిర్వహించాలి

వాజేడు: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక, కొత్త రేషన్ కార్డుల మంజూరు కోసం చేపట్టే సర్వే సమగ్రంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి సర్దార్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సింగ్ మాట్లాడుతూ.. ఈ నెల 16 నుంచి 20 వరకు అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారుల ముసాయిదా లిస్టు ఎంపిక చేస్తారని తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయ, ఏఓ మహేష్, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మంగపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుంచి అమలు చేయనున్న సంక్షేమ పథకాలపై మండల ప్రత్యేకాధికారి తుల రవి అధ్యక్షతన రాజకీయ పార్టీలకు అతీతంగా మాజీ ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సన్నాహక సమన్వయ సమావేశాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పథకాల నిబంధనలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భద్రు, తహసీల్దార్ తోట రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు ఏఓ చేరాలు, ఎంపీఓ మమత, సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లిన కారు



మంగపేట: మండలంలోని మల్లూరు లక్ష్మీనర్సింహాస్వామి ఆలయానికి వెళ్తున్న భక్తుల కారు అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న లోయలోకి దూసుకుకెళ్లిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణగూరు పట్టణంలోని శివలింగాపురానికి చెందిన సింగరేణి ఉద్యోగి దోసపాటి కిశోర్ కుటుంబ సభ్యులతో పాటు మరో నలగురితో కలిసి హేమాచలున్ని దర్శించుకునేందుకు గుట్టపైకి వెళ్తున్నారు. ఈ క్రమంలో మార్గ మధ్యలోని మెడిషనల్ ప్లాంటేషన్ ఆర్చీ వద్ద గుట్ట బోరు ఎక్కుతున్న క్రమంలో బ్రేక్‌ఫెయిల్ అదుపు తప్పి వెనుకకు వచ్చి రోడ్డు పక్కన ఉన్న చెట్లను ఢీకొంటు వచ్చి చిన్న పాటి లోయలో నిలిచి పోయింది. కారులో 08 మంది ఉండగా అందులో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు.